జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 26 | జులై | 2025 ◆ పేజీలు : 5

## గిరిజన చిన్నారుల విద్యను బలోపేతానికి ఉద్దీపకం వర్క్ బుక్ :: ఐటిడిఎ పీవో బి.రాహుల్



**బూర్గంపహాడ్, జూలై25 (ప్రజాజ్యోతి):** గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఐటిడిఎ పీవో బి.రాహుల్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని భాస్కర్ నగర్,రాజీవ్ నగర్ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను

మిగతా 2 లో...



# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది...

- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 25, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్ లో ,పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు నెరవేరిందని, గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగి పోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు, ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు. ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగిందని ,కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా

మిగతా 2 లో...



## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

- యువత భవిష్యత్తుకు భద్రత కోసం ఫర్నిచర్ తయారీలో శిక్షణా కార్యక్రమం
- ఈనెల 29న కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం
- పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన 30 సంవత్సరాల లోపు గిరిజన యువకులకు అవకాశం

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 25, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఆదివాసి )యువత భవిష్యత్తు కోసం ఆర్థికంగా, నైపుణ్య పరంగా ఎదగాలని జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ నేషనల్ లెవెల్ శిక్షణ సంస్థ నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ప్రత్యేకంగా అమలు చేస్తున్న ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ కోర్సులో మొదటి దశగా కొత్తగూడెం జిల్లాలోని

మిగతా 2 లో...

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

- 24.3 అడుగుల వద్ద గోదావరి



**భద్రాచలం, జూలై 25,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి ఉప్పొంగి గోదావరిలో కలుస్తుండటంతో గోదావరికి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో భద్రాచలం వద్ద శుక్రవారం సాయంత్రానికి 24.3 అడుగుల వద్ద గోదావరి ప్రవహిస్తోంది. ఉదయం 6 గంటలకు 21 అడుగులు ఉన్న గోదావరి సాయంత్రానికి 24.3 అడుగులకు చేరుకుంది. 2,57,086 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలగా భద్రాచలం ఏజెన్సీలో చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరదవచ్చి చేరడంతో ఒక గేటు రెండగులు మేర, 6 గేట్లు పూర్తిగా ఎత్తి నీటిని కిందకు వదిలారు. కిన్నెరసాని గేటు కూడా ఎత్తడంతో కిన్నెరసాన వరద కూడా గోదావరిలో వచ్చిచేరుతోంది.

## ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు



**ఇల్లందు, జులై 25, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల శ్రేయస్సే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు మున్సిపల్ పరిధిలో లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా వెళ్లి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ఎమ్మెల్యేను కలిసే అవకాశం ప్రజలకు దక్కలేదని, తమ ప్రభుత్వంలో నేరుగా ఎమ్మెల్యేలు, మంత్రులే ప్రజల వద్దకు వెళ్లడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని

మిగతా 2 లో...

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది



(మొదటి పేజీ తరువాయి...)
1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారన్నారు, ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంద నీ, ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నా మన్నారు,
కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టడం జరిగిందని, అదేవిధంగా కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశాం,అని తెలిపారు.
ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్నసన్నబియ్యాన్నిసద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందు కెళ్లాలని కోరారు, ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం శాసన సభ్యులకు కూనంనేని సాంబశివరావు ,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం







(మొదటి పేజీ తరువాయి...)
అమలు చేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, రైతు భరోసా, సన్నలకు రూ. 500 బోనస్ లతో పాటు మరెన్నో అంశాల పథకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వరరావు, యదల్లపల్లి అనసూయ, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, హరిహర క్షేత్ర చైర్మన్ గందే సదానందం, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పత్తి స్వప్న, వార రవి, అంకపాక నవీన్, ఆజామ్, కొక్కు నాగేశ్వరరావు, నాయకులు ఎస్. కె. జానీ, జాఫర్, సైదా మియా, ఎర్రసంగి ఎంకన్న, వత్స వెంకన్న, విజయ, మున్నా, చిల్లా భారతి, నాని, కుమార్, శంకర్, శ్రీను, కమల్ కోరి, గోపగాని రాజు, పడిదల నవీన్, రవిశంకర్, మెరుగు కార్తీక్, ఏనుగంటి శ్రీను, ఎల్లయ్య, గోచికొండ శ్రీదేవి, గోచికొండ సత్యనారాయణ, లోకేష్, పెద్దినేని హరినాథ్ బాబు, పండు, రాకేష్, బక్కతట్ల వెంకన్న, బొల్లి రాజు, వాసుదేవ్, చిన్ని సింగ్, సుదర్శన్ కోరి, ఉల్లింగ సతీష్, జీవి భద్రం, పింగళి నరేష్, లింగంపల్లి శ్రీనివాస్, రవి, పెండ్యాల రాజు, కంచర్ల శ్రీనివాస్, యండి. ఇబ్రహీం, పందిళ్ళ వెంకన్న, అను, మేకల శ్యామ్, కాటిక శ్రీనివాస్, నీలపు రమేష్, ఈసం నరసింహారావు, చిన్ని, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మణ్, బండి ఆనంద్, డి. శివకుమార్, మేకల రాజేష్, వీర, మహిళా, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన చిన్నారుల విద్యను బలోపేతానికి ఉద్దీపకం వర్క్ బుక్

(మొదటి పేజీ తరువాయి...)
ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పీవో ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భాస్కర్ నగర్ జిపిఎస్ పాఠశాల టీచర్ రాజ్యలక్ష్మి ఎంతో క్రమశిక్షణగా పిల్లలకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు అర్థమయ్యే రీతిలో బోధించి వర్క్ బుక్ లోని అంశాలు తప్పులు లేకుండా బోర్డుపై రాసి వాటి అర్థాలు అనర్గళంగా చెప్పడంతో టీచర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ సిఆర్ పి శ్రీదేవి,ఉపాధ్యాయునిలు మంగమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో మొక్కలు నాటిన జిల్లా వైద్య అధికారిని, ఎంపీడీఓ




**టేకులపల్లి,జూలై,ప్రజాజ్యోతి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆవరణలో 100 మునగ మొక్కలు 100 ఇతర రకాలు,ఔషధ మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జయలక్ష్మి,ఎంపీడీవో మల్లీశ్వరి,వైద్యాధికారులు డాక్టర్ కందుల దినేష్ డాక్టర్ ,కంచర్ల వెంకటేష్ డాక్టర్ మధు వరుణ్ లు శుక్రవారం స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో కూడా మునగ మొక్కలు ఇతర ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు వజ్జా పార్వతి,పాయం శ్రీనివాస్,స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్వేత ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా,సూపర్వైజర్లు గుజ్జా విజయ,కౌసల్య సింగ్,నాగు,వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి...)
పది మంది గిరిజన యువతకు అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు, ఈ కోర్స్ మూడు నెలల పాటు కొనసాగుతుంది. కోర్సు ఫీజు రూ.5,000 కాగా, వసతి, భోజనానికి కలిపి మొత్తం రూ.15,000 వరకు ఖర్చవుతుంది అని తెలిపారు. కోర్సు ఫీజు 5000 రూపాయలను జిల్లా యంత్రాంగం ద్వారా భరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మన జిల్లా అటవీ ప్రాంతం కావడం వల్ల టింబర్, ఇతర చెక్క సామాగ్రి అందుబాటులో ఉండటం వల్ల ఫర్నిచర్ రంగంలో యువతకు అవకాశాలు ఉన్నాయని ,అందుకే ఈ కోర్సు ఎంపిక చేయడం జరిగింది అని కలెక్టర్ తెలిపారు, ఈ శిక్షణ పూర్తి చేసిన అనంతరం నెలకు రూ.15,000 పారితోషికంతో శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్ ఎస్ టి ఐ నుండి శిక్షణ పొందిన వారికి హైదరాబాదులోని ప్రఖ్యాత సంస్థల నుండి తక్షణమే అప్రెంటిషిప్ అవకాశాలు లభిస్తాయి అన్నారు ,శిక్షణ అనంతరం బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కోర్సు ద్వారా ప్రత్యేకంగా ఎస్టీ (ఆదివాసీ) యువతకు ప్రయోజనం కలిగేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ దూరంగా ఉందని, ఒంటరిగా ఉండాలంటే ఎలా అని భయపడకుండా ఆసక్తి గల ఆదివాసి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం వచ్చే దఫాల్లో బాలికలకు కూడా ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశం ద్వారా మీరు ఉద్యోగం పొందవచ్చు లేదా స్వయం ఉపాధి ప్రారంభించవచ్చు. మీ భవిష్యత్తు కోసం మూడు నెలలు కష్టపడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం పొందిన యువతకు దేశవ్యాప్తంగా అవకాశాలున్నాయి. ఇది భవిష్యత్ నిర్మాణానికి మనం వేసే ఒక మెట్టు అని అన్నారు. ఈ శిక్షణపై ఆసక్తిగల యువతకు అవగాహన కల్పించేందుకు జూలై 29న ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నాము. 30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఆదివాసి యువకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సంస్థ, ఉద్యోగ భద్రత కోసం...

# ఉద్యమ శంఖనాదం

- బొగ్గు సంస్థల్లో ఉత్పత్తి పెరిగినా.. ఉద్యోగాలలో భారీ కోత
- సింగరేణిపై పెరుగుతున్న రాజకీయ జోక్యం
- రూ. 39,661 కోట్ల బకాయిలతో.. కంపెనీ ఆర్థిక సంక్షోభం దిశగా..!?
- ప్రభుత్వ నిర్లక్ష్యం, బకాయిల పెరుగుదలతో సంస్థ భవిష్యత్తుకు ముప్పు..!
- బొగ్గు సంస్థ, ఉద్యోగుల రక్షణకు ఎబికేఎంఎస్ ఉద్యమ శంఖారావం..
- నాలుగు దశల ఉద్యమ కార్యాచరణతో ముందడుగు
- ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా పలు అంశాలను వెల్లడించిన పి. మాధవ నాయక్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 25, ప్రజాజ్యోతి :** సింగరేణి – కోల్ ఇండియా – నైవేలి వంటి ప్రధాన బొగ్గు సంస్థలను.. ప్రైవేటీకరణ, ఉద్యోగాల తగ్గుదల, కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాల నుంచి రక్షించాల్సిన అవసరం ఏర్పడిందని, అఖిల భారత ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఎబికేఎంఎస్ ) అభిప్రాయపడింది . ఈ నేపథ్యంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ఉద్యమానికి సంభందించి కొత్తగూడెం బీఎంఎస్ భవన్ లో శుక్రవారం ప్రత్యేక ఉద్యమ పోస్టర్ ను ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ.., బొగ్గు పరిశ్రమలలో ఉత్పత్తి వృద్ధి జరుగుతుండగా, ఉద్యోగాలు మాత్రం గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారని ఆవేదన చెందారు. గతంలో 1.3 లక్షల మంది ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల బొగ్గు సింగరేణి సంస్థలో ఉత్పత్తి జరిగితే, ప్రస్తుతం కేవలం 39 వేల మంది ఉద్యోగులతోనే 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో కూడా గతంలో 6.5 లక్షల మంది పనిచేసినా, ఇప్పుడు కేవలం 2 లక్షల ఉద్యోగులతోనే 800 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగడం ఆందోలనకరమన్నారు. ఉత్పత్తిలో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్న.. ఉద్యోగాల్లో విపరీతమైన తగ్గుదల కనబడుతుందని తెలిపారు. ఇది కార్మిక శక్తిని దూరం చేసే విధానానికి నిదర్శనం అని అయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో శాశ్వత ఉద్యోగాలను తగ్గిస్త.. తక్కువ వేతనం, భద్రత లేని కాంట్రాక్టు కార్మికులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అన్నారు. వారి శ్రమకు ఫలితంగా కనీస వేతనాలు (హై పవర్ కమిటీ ప్రకారం) , సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లను యాజమాన్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విధానం కచ్చితంగా శ్రమ దోపిడీకి నిదర్శనమని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణలో కనీస వేతన సవరణ జరగకపోవడం ఆందోళన కరమని అయన తెలిపారు.

### బకాయిలు భారం ..

ట్రాన్స్కో–జెన్కో సంస్థల నుండి పెరిగిన బకాయిలు, బొగ్గు సంస్థల ఆర్థిక స్థితిని దెబ్బతీసుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానంతో సింగరేణిని ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళే ప్రమాదముందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్ల బకాయిలు ఉంటె.. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో అవి రూ. 39,661.57 కోట్లకు పెరిగాయన్నారు. అందులో బొగ్గు తాలుకు రూ. 14,743.25 కోట్లు, విద్యుత్ తాలుకు రూ. 24,918.32 కోట్లు అని స్పష్టం చేశారు. ఈ బకాయిల చెల్లింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అయన ఆరోపించారు. ఈ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడానికి, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ విస్తృతంగా చర్చించి ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవి ష్యత్తు, సాంకేతిక సామర్థ్య పరిరక్షణ కోసం కార్మికులు, ప్రజలతో కలసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించేం దుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ అంశాల నేఫధ్యం లోనే సింగరేణి వ్యాప్తంగా నాలుగు దశల్లో ఉద్యమం చెప్పట్టేందుకు ఎబికేఎంఎస్ సిద్ధమయ్యిందని అయన పేర్కొన్నారు.

### ఉద్యమ కాలపట్టిక వివరాలు ఇలా:

1. జూలై 24–31: పిట్ /గేట్ మీటింగ్ లు
2. ఆగస్టు 5–14: కోల్బెల్ ప్రాంత గ్రామాల్లో పబ్లిక్ అవగాహన సమావేశాలు
3. ఆగస్టు 25–సెప్టెంబర్ 5: కార్మికవాడలలో బహిరంగ సమావేశాలు, మీడియా సమావేశాలు
4. సెప్టెంబర్ 15: అన్ని ప్రాంతీయ కార్యాలయాల వద్ద ఒక్కరోజు ధర్నా, హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నా

### ముఖ్య డిమాండ్లు ఇవి :

- రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్యను పెంచి, 50% ఉత్పత్తి వాళ్ళతోనే జరిగేల చూడడం
- కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటి వేతనాలు, సిఎంపిఎఫ్, వైద్యం, క్వార్టర్లు కల్పించడం
- సంస్థ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు
- సిఎంపిఎఫ్ ను పూర్తిగా ఆన్ లైన్ చేసి పెన్షన్ సమస్యలు పరిష్కరించడం
- తెలంగాణ ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలి
- బొగ్గు గనుల్లో చట్టబద్ధత గల భద్రతా చర్యలు తీసుకోవడం
- కాలుష్య నియంత్రణ చర్యలు తప్పనిసరి చేయాడం
- సింగరేణి, కోల్ ఇండియాలలో ఒకే రకమైన యూనియన్ వెరిఫికేషన్ విధానం
- ఆపెక్స్, జెసిసి , వెల్ఫేర్, సేఫ్టీ కమిటీల సమావేశాలు రెగ్యులర్ నియమితంగా జరపడం
- సింగరేణి కార్మికుల ఇళ్ల పథకంపై ఐటి రీయింబర్స్ మెంట్ అమలుచేయాడం

ఈ ఉద్యమం కార్మిక హక్కుల కోసం మాత్రమే కాదు, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, ఉద్యోగుల భద్రత, ప్రభుత్వ కట్టుబాటు విధానాలను తిప్పికొట్టేందుకు అని మాధవ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్. పవన్ కుమార్, జీవి కృష్ణా రెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల. గణేష్, ఎం. శ్రీనివాస్, కాసర్ల మోహన్, డి.శామలాల్, రంజిత్, రాజేష్, అనుష, అశ్విని, రామ అరుణ, జయ తదితర నాయకులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ రాజకీయాల్లో.. రాష్ట్రీయ లోక్ దళ్

- ఆర్ఎల్డి పార్టీ కార్యకలాపాలు వేగవంతం..
- ఉచిత పర్సనాలిటీ డెవలప్మెంట్ , స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసుల నిర్వహణ
- ప్రతి జిల్లాలో నేతల నియామకానికి కార్యాచరణ
- నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు ఏర్పాటు
- స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి పార్టీ సిద్ధం..!
- విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 25, ప్రజాజ్యోతి :** తెలంగాణలో రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డి) పార్టీ తన కార్యకలాపాలను వేగవంతం చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. అతని నేతృత్వంలో శుక్రవారం కొత్తగూడెం కేంద్రంగా ఉర్దూఘర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహిచారు. ఆయన మాట్లాడుతూ.., తెలంగాణలో ఆర్ఎల్డి పార్టీ యాక్టివ్‌గా పని చేయనుందని, ప్రతి జిల్లాలో నాయకులను నియమించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా పార్టీని నిర్మిస్తున్నామని అన్నారు. యువత అభివృద్ధి లక్ష్యంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు, పొలిటికల్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ వంటి కార్యక్రమాలను ఉచితంగా అందించెందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలు యువతకు రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని ఆయన ఆశభావం వ్యక్తపరిచారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యమని.. అందుకోసం 2, 3 నెలలకొకసారి ప్రతి ఉమ్మడి జిల్లాలో జాబ్ మేళాలు నిర్వహించేందుకు పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మా రాజకీయ వ్యూహంలో భాగంగా తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేఫధ్యంలోనే ప్రజా సమస్యలపై స్పష్టమైన దృష్టితో పార్టీ ముందుకు సాగుతోందన్నారు. మీడియా చొరవ, పార్టీ ప్రచారంలో భాగంగా "జర్నలిస్టు నిఘ" పేరుతో వీక్లీ పేపర్లు ప్రచురిస్తున్నట్టు వెల్లడించారు. దీంతో ప్రజల మద్దతు పొందడంలో మీడియా పాత్రను సద్వినియోగం చేసుకుంటామని అభిప్రాయపడ్డారు. సామాజిక సేవ, యువత శక్తీకరణ, రాజకీయ పారదర్శకత వంటి అంశాలతో ముందుకు సాగుతూ.., ప్రణాళిక బద్దంగా తెలంగాణల రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్గాలను ఆర్ఎల్డి పార్టీ అన్వేషిస్తుందని అయన విశ్వాసం వ్యక్తపరిచారు. ఇందులో భాగంగా భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా కట్టా. సతీష్ ను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్ , భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా. సతీష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జానీ, భద్రాద్రి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సోమేశ్, అశ్వారావు పేట నియోజకవర్గం ఇంచార్జ్ ప్రసాద్ పలువురు, నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోరంపల్లిబంజర్ పీహెచ్సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్వో



**బూర్గంపహాడ్, జూలై 25 (ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ పీహెచ్సీని డిప్యూటీ డీఎంహెచ్వో సైదులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీలో రికార్డులు, ల్యాబ్, ఫార్మసీని తనిఖీ చేసి రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు 24 గంటలూ వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో వైద్యులు, సిబ్బందితో కలి సి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీడీవో స్పందన, వైద్యురాలు లక్ష్మి సాహితీ, ఆయుర్వేద వైద్యురాలు బి.జయ, హెల్త్సూపర్వైజర్ రమణ, టీవీ రామనర్సయ్య, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎంఎలెచ్పీలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూలై 25,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాం గ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

### రామాలయంలో భక్తుల పూజలు...

శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో భద్రాచలంలోని రామాలయంలో శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు అమ్మవారి పూజలందుకున్నారు. మొదటి శుక్రవారం కావడంతో మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని పూజలు చేశారు.

## సబ్ జైలు ను సందర్శించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి




**భద్రాచలం, జూలై 25, ప్రజాజ్యోతి :** భద్రాచ లం సబ్ జైలు ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ శుక్రవారం సందర్శించా రు. ఈ సందర్భంగా విచా రణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విచారణ ఖైదీలు సత్ప్ర వర్తనతో మెలగాలని, జైలులో ఉన్న ఖైదీలను విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, ఇతర సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితి గురించి వివరించారు. ఖైదీల్లో మార్పుకు కృషిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా చైల్డ్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశుగృహను సందర్శించి శిశువుల సంరక్షణ కేంద్రాన్ని సజావుగా నడపాలని, పిల్లలను సొంత పిల్లలుగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్ పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై.. సేవాలాల్ సేన దీక్ష

- రైతులను మోసం చేస్తే ఉరుకోం..
- రెండు లక్షలపై అప్పు ఉన్న రైతులకూ మాఫీ వర్తించాలి
- లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా విడుతల వారిగా నిరసన దీక్షలు
- ప్రభుత్వానికి సేవాలాల్ సేన డిమాండ్



**పాల్వంచ రూరల్, జూలై 25, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని విస్తృతంగా, షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద శుక్రవారం 'రైతు రుణమాఫీ దీక్ష' నిర్వహించారు. ఈ దీక్షకు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న నాయకులకు అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్షను ముగింపుచేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ చంద్ నాయక్ మాట్లాడుతూ.., రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి నేడు మాఫీ చేయకుండా ప్రజలను మోసం చేస్తే సేవలాల్ సేన చూస్తూ ఉరుకోదని ప్రభుత్వానికి హెచ్చరించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ రైతులను విస్మరించటం విశ్వాస ఘాతకమే అవుతుందని అయన అన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పుట్టెడు కష్టాలతో, ఆర్థిక భారంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారని, అయినా వారి పట్ల ప్రభుత్వం ఎలాంటి కనికరం చూపించకపోవడం బాధాకరమని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు రైతులకు అనేక రకాల హామీలతో వరాల వర్షం కురిపించిందని, అందులో ఎ ఒక్క హామీని సరిగా తీర్చలేదని మండిపడ్డారు. రైతులకు అప్పులు తీరక, గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వం నుంచి అందే రుణమాఫీ సకాలంలో అందక రాష్ట్రంలో రైతులు బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నరని, ఇలాంటి విషాద సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్న .. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు లలో ఎలాంటి చలనం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వడమే కాదు అధికారంలో వచ్చిన తర్వాత వాటిని అమలుపరచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్నదానితో సంబంధం లేకుండా రైతు రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమ కార్యచరణలు తీసుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ రైతు రుణమాఫీ దీక్షకు వివిధ కుల సంఘాల నాయకులు, పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు, సేవాలాల్ రైతు సేన రాష్ట్ర అధ్యక్షులు భూక్య బద్రు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, సేవాలాల్ ధర్మ జాగరణ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపల మంగీలాల్ నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి భానోత్ నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మణుగూరు మండల అధ్యక్షులు తేజావత్ సురేష్ నాయక్, భద్రాచలం మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సభావత్ సీతారాం నాయక్, హతిరం నాయక్, లావుడియా రమేష్ నాయక్, బోడ రవి నాయక్, లావుడియా చరణ్ నాయక్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మురికి కూపంలో అశోక్ నగర్ కొత్త కాలనీ

- పారిశుద్ధ్యం మరచిన అధికారులు
- కాలనీలో సమస్యలపై పర్యటించిన సిపిఎం బృందం

**భద్రాచలం టౌన్, జూలై 25(ప్రజాజ్యోతి ):**భద్రాచలం పట్టణం లోని అశోక్ నగర్ కొత్త కాలనీ మురికి కూపంలో కురుకుపోయాయని,పారిశుద్ధ్యం మరచిన అధికారులు తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 14వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ సిపిఎం బృందం సమస్యలపై పర్యటన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత అనేక పర్యాయాలు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గత అనేక నెలలుగా డ్రైనేజీ పూడిక తీయకపోవడం తో పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయని అన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మారుమూల కాలనీల పట్ల అధికారులు వివక్షత వీడాలని, పేదల నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యం చేపట్టాలని, దోమల మందు పిచికారి చేయాలని, బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, చాట్ల శ్రీనివాస్, అజయ్ కుమార్, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ జానకమ్మ, హైమావతి, లంబు రమణ, వైపూర్ణిమ, మునీశ్వరరావు, సాంబ, 17వ వార్డు జోన్ కన్వీనర్ డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చేపల వేట..కావద్దు విషాదం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలిఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,జూలై25,ప్రజాజ్యోతి :** విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదల సంభవించే ప్రాంతాలను గుర్తించి అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే రహదారులు, కాల్వట్ల పై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నీటి సరఫరా అధికారులను సూచించారు. వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరా లో అంతరాయం రాకుండా సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు.నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని,కుటుంబాన్ని విషాదంలోనింపదని వారు తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు.ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని,పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందిని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100,112కి కాల్ చేయాలని కోరారు.

# చారిత్రాత్మక ఉద్యమాలకు నెలవు ఈ నేల

- ఈ ప్రాంతా, జిల్లా, రాష్ట్ర, అంశాలపై 38 తీర్మానాలు
- సిపిఐ పోరాటాల ఫలితమే పోడు భూములకు పట్టాలు
- జిల్లాలో అన్ని వనరులున్న అన్యాయమే జరుగుతుంది
- జిల్లా అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్నాం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- సిపిఐ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలి... ఎస్ కే సాబీర్ పాషా.. సిపిఐ జిల్లా కార్యదర్శి



**అశ్వారావుపేట, జూలై 25, ప్రజాజ్యోతి:** ఎన్నో చారిత్రాత్మక పోరాటాలకు ఉద్యమాలకు అశ్వారావుపేట ప్రాంతం నాంది పలికిందని అటువంటి ఉద్యమస్ఫూర్తితో నేడు, రేపు భారతకమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలు నిర్వహిస్తున్నామని విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం భద్రాచలం రోడ్డులోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ సీనియర్ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం, రాష్ట్ర నాయకులు అయోధ్య అమరవీరుల జ్యోతిని వెలిగించడంతో మహాసభలు ప్రారంభమవుతాయన్నారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణతో పాటు రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, వాసిరెడ్డి సీతారామయ్య, రాజకుమార్ తదితరులు హాజరు కానున్నారు.ఈ మహాసభలలో 700 మంది ప్రతినిధులు హాజరుకారున్నారని ఈ ప్రాంత, జిల్లా,రాష్ట్రానికి సంబంధించిన 38 అంశాలపై తీర్మానాలను ఆమోదించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలలో 700 గ్రామాల్లో పతాకావిష్కరణలు జరిగాయని, జిల్లాతో పాటు ఈ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. జిల్లాలో నీరు బొగ్గు విద్యుత్ వంటి అన్ని వనరులు ఉన్న ఈ జిల్లాకు అన్యాయమే జరుగుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ వలన ఈ జిల్లాలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని డిజైన్ మార్చి ఈ జిల్లా రైతులకు మేలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని ప్రభుత్వానికి ప్రతిపాదించారని అందుకు ప్రభుత్వం నుంచి కూడా సానుకూల స్పందన వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రభుత్వంలో సిపిఐ కూడా భాగస్వామ్యంగా ఉన్నందున ప్రతి సమస్యని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎత్తు యూనివర్సిటీ జిల్లాకి రావడం వలన ఎంతో అభివృద్ధి చెందుతుందని వివిధ దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడికి తరలివస్తారన్నారు. గత ప్రభుత్వంతో అన్ని పార్టీలను సమన్వయం చేసుకుంటూ పోడు భూములపై ఉద్యమం నిర్వహించామని దాని ఫలితంగా 1.51 లక్షల ఎకరాలకు పోడు భూమిపట్టాలు అందాయని, ఇంకా 1.02లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రం నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడిందని ఇక్కడ అన్ని వసతులతో బస్టాండ్ నిర్మించాలని ,బస్ డిపోను కూడా ఏర్పాటు చేయాలన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీ, పోలీస్ సబ్ డివిజన్, రెవెన్యూ డివిజన్ వంటి కార్యాలయాలు ఏర్పాటుకు పార్టీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. అశ్వారావుపేట నుండి జిల్లా కేంద్రానికి రహదారులను అనుసంధానం చేయడంతో పాటు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని, అందుకు అధికారులను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు గన్నీన రామకృష్ణ, ఉప్పుశెట్టి రాహుల్, వేల్పుల మల్లికార్జునరావు, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, సాయి, అజిత్, సయ్యద్ రజీ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కరిసెల వాగు

- హైలెవెల్ వంతెన లేక ప్రజలు ఇబ్బందులు



**టేకులపల్లి,జూలై25,ప్రజాజ్యోతి :** మండలంలో గతం మూడు రోజు నుంచి పడుతున్న భారీ వర్షాలకు బేతంపూడి కరీసెలా వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాలకు వాగుకు నీటి ప్రవాహం పెరగడంతో పొంగిపొర్లుతున్నాయి. వాగు దాటే సాహసం చేయలేకపోతున్నాం అని గ్రామస్తులు తెలిపారు. ప్రతిసారి వరద ఉధృతి పెరిగినప్పుడల్లా బేతంపూడి గ్రామాల్లోకి ప్రజా రవాణా ప్రజా అవసరల నిమిత్తం బయటికి పోకుండా చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అని గ్రామస్తులు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపించి హై లెవెల్ వంతెనని నిర్మించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కిన్నెరసాని నది పరివాహక ప్రాంత ప్రజలకు వరద హెచ్చరిక



**పాల్వంచ(రూరల్), జూలై 25,ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని రిజర్వాయర్ డ్యాం కీ భారీ వర్షం కారణంగా ఎగువన నుంచి అతి భారీ వర్షపాత సూచన ఉన్న నేపథ్యంలో,కిన్నెరసాని డ్యాంకి భారీగా వరద నీరు చేరుతున్నది.ప్రస్తుతం కిన్నెరసాని రిజర్వాయర్ నీటిమట్టం: 403.70 అడుగుల ఉండగా,శుక్రవారం రాత్రి 10:00 గంటలకు కిన్నెరసాని డ్యాం గేట్లు ఎత్తి వరద నీటిని దిగువ గల కిన్నెరసాని నది/వాగులోకి వదలబడును అన్ని తెలియజేశారు.కిన్నెరసాని నది పరివాహక ప్రాంత ప్రజలు వ్యవసాయ అవసరాలకు గాని మరి ఏ ఇతర అవసరాలకు కిన్నెరసాని నదిని దాటే ప్రయత్నం చేయరాదు.పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్ని తెలపటం జరిగింది.

## యూరియా రైతులకు అందే విధంగా చూడాలి.



- యూరియా బ్లాక్ మార్కెట్ను అరికట్టాలి.
- రైతులకు రుణమాఫీ చేయాలి.
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివ నాయక్ డిమాండ్

**టేకుల ప ల్లి, జూలై2 5 , ప్రజాజ్యోతి:** మండలంలోని సొసైటీ కార్యాలయం నందు జిల్లా సేవాలాల్ సేన కమిటీ రైతు సదస్సు కార్యక్రమాన్ని టేకులపల్లి మండల సేవలల్ సేన అధ్యక్షులు భూక్య దేవ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సదస్సుల ముఖ్య అతిథిగా జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షుడు శివనాయక్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి,రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని,యూరియా కోసం లైన్లు కట్టకుండా మండలానికి రెండు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వాని కోరారు, అదేవిధంగా పోడు భూములకు సర్వే జరిగి కొంతమందికి పట్టాలు రాని వాళ్ళు ,పోడు భూములు పట్టాలు ఉన్నవాళ్లకు కరెంట్ లైన్ బోర్లు వేయించిన వాళ్లకు ఫారెస్ట్ అధికారులు ఇబ్బందికి గురి చేస్తున్నారు, అలాంటి ఇబ్బంది జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు, అదేవిధంగా దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పుట్టేడు కష్టాలతో ఆర్థికగా భారంతో ఉన్నారు కొంతమంది యూరియా మందు కట్టాలను మండలంలో కొంతమంది దళారీ వ్యవస్థ ఏర్పడి యూరియా మందు కట్టలు బ్లాక్ లో నిలువ చేసుకొని 400లకు అమ్ముతావున్నారు. రైతులకు మోసం చేస్తా ఉన్నారు , కాబట్టి అధికార యంత్రాంగం స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు లేని ఎడల ఏవో కార్యాలయాన్ని ముట్టడిస్తాము అని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్, రాజా నాయక్, సునీల్ నాయక్, రూపుల నాయక్, మానిసింగ్ నాయక్, లచ్చు నాయక్, నరేష్ నాయక్, కుమార్ నాయక్ , రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు సాధించిన ఘనత



**పాల్వంచ(రూరల్), జూలై 25,ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని శ్రీ చైతన్య విద్యార్థులు నేషనల్ ఎరోనాటిక్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నాసా వారు నిర్వహించిన ప్రాజెక్టు రూపకల్పన పోటీలలో స్నిగ్ధా కార్తికేయ,వి ఆకర్ష,వి తులసిరాజు,ఏ యోగ కార్తికేయ,వి హనీఫ్కె,మైథిలి,గాయత్రి, అయానుద్దీన్,ఎండి గ్రూపుగా ఏర్పడి స్పేస్ కాలనీ ప్రాజెక్టును రూపొందించగా జాతీయస్థాయిలో మూడో బహుమతిని రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిని సాధించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు రూపకర్తల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య మేడం మాట్లాడుతూ పిల్లలు తమ నైపుణ్యాన్ని జ్ఞానాన్ని ఉపయోగించి ప్రాజెక్టును రూపొందించడం గర్వించేదగ్గ విషయమని పరీక్షలైన ప్రాజెక్టులైన విజయం మాత్రం శ్రీ చైతన్య విద్యార్థి ఘనవిజయమానికి సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు,విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు విద్యార్థులకు షీల్డ్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య మేడంతో పాటుగా డీఎన్ మధు,సి ఇంచార్జ్ నాగబాబు,పాదయానికి ఉపాధ్యాయులు,డిటిపి ఆపరేటర్ నరసింహారావు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వర్షంలో తడిసిన తీగలు, తాడుతో కట్టిన ప్రాణాలు - ఇది ప్రజా పాలనా..?

- బీఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ.



**లక్ష్మీదేవిపల్లి, జూలై 25, ప్రజాజ్యోతి:** వర్షాలు విపరీతంగా పడుతున్నా, తండాలలో కరెంట్ తీగలు తెగిపోయినా ప్రభుత్వ పాలన మాత్రం నిద్రలో మునిగిపోయిందని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పలు గిరిజన గ్రామాలు – ముఖ్యంగా రేగళ్ల పెద్దతండ, మునియా తండాలో ఎలక్ట్రిసిటీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా మునియా తండాకు వెళ్లే ప్రధాన రహదారిలో భూక్యా వీరన్న ఇంటి సమీపంలో కరెంటు తీగలు తెగిపోయిన పరిస్థితిలో ఉన్నాయి. ఇవి తాడుతో కట్టబడిన మూలికలపై ఆధారపడి వున్నా, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అల్యూమినియం కండక్టర్ పూర్తిగా తెగిపోవడంతో కేవలం ఒకే లీడ్ మీద కరెంట్ సరఫరా జరుగుతోంది. ఎప్పుడు ప్రమాదం జరిగితే ఏమవుతుందోనని స్థానికులు భయాందోళనలో ఉన్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీల్లో నిధుల్లేవన్న పేరుతో సమస్యలను తేలిగ్గా తీసుకుంటున్నారని మండిపడ్డారు. వర్షాలు విపరీతంగా కురుస్తున్న తరుణంలో బ్లీచింగ్ పౌడర్ లేకపోవడం, కాలువలు మురికి నీటితో నిండిపోవడం వల్ల గ్రామాలు చెత్తకుప్పలుగా మారాయని లావుడ్య పూర్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో గ్రామాలు, తండాలు అభివృద్ధి బాటలోకి వచ్చాయి. కానీ ప్రజా పాలన పేరుతో నేడు జరుగుతున్న ఈ నిర్లక్ష్యం అమానుషం. ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు అని విమర్శించారు. ఇప్పటి కైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మురికితనాన్ని తొలగించి, స్తంభాలు మరియు కరెంటు తీగలను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ తరపున అధికారుల కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.